RNI-TELTEL/2017/72695

3 నవంబర్ 2022

# శుభ తెలంగాణ

గురువారం, మేడ్చల్ | ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :245 | వెల: 4 రూ/. | Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

**స్టాఫ్ రిపోర్టర్లు కావలెను....**

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.
8142325167

## 118జీవోతో మధ్యతరగతి ప్రజలకు మేలు



**హైదరాబాద్** తాము చేసిన పోరాటం వల్లే రాష్ట్ర ప్రభుత్వం జీవో 118ని విడుదల చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్పష్టం చేశారు. ఎల్బీనగర్, మేడ్చల్, రాజేంద్రనగర్, కార్వాన్, జూబ్లీహిల్స్, నాంపల్లి నియోజకవర్గాల పరిధిలో ఇండ్ల నిర్మాణాల క్రమబద్ధీకరణ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ జీవో 118 జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానన్న సంజయ్.. కుంటి సాకులు చెప్పకుండా జీవో 118ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రాజీనామాకు భయపడే ప్రభుత్వం ఈ జీవో తెచ్చిందన్నారు.
అప్పటికే నిర్మించుకున్న ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చారని, ఎనిమిదేళ్లుగా ఆ ఇండ్లను క్రమబద్ధీకరించకుండా రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

## మునుగోడు ఉపఎన్నిక..

# పోలింగ్‌కు సర్వంసిద్ధం

**చండూరు** మును గోడు ఉపఎ న్నికకు సర్వం సిద్ధ మైంది. ఉపఎన్నిక పోలింగ్‌కు అధికా రులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. డిస్ట్రిబ్యూ షన్ కేంద్రమైన చండూరులోని డాన్‌బోస్కో కాలేజీకి సిబ్బంది చేరుకున్నారు. గ్రామాల వారీగా సిబ్బందికి ఎన్నికల సామాగ్రి అధికారులు పంపిణీ చేస్తున్నారు. సామాగ్రి తీసుకున్న సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తున్నారు. మునుగోడు నియోజక వర్గంలో నేడు ఉదయం 7 గంటలకు ఉపఎన్నిక పోలింగ్ ప్రారంభం కానుంది. సాయం త్రం 6 గంటల వరకు ఓటింగ్ కొనసాగనుంది. నియోజక వర్గంలో మొత్తం 2,41,855 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,21,720 మంది పురుషులు, 1,20,128 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ నెల 6న ఓట్లను లెక్కించనున్నారు. వచ్చే సాధారణ ఎన్నికలకు సెమీఫైనల్‌గా భావిస్తున్న ఈ ఉపఎన్నికను పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బరిలో నిలిచారు.

మండలాల వారీగా ఓటర్లు..

చౌటుప్పల్- 59,433 (పురుషులు- 29,882, మహిళలు- 29,547) నారాయణపురం- 36,430 (పురుషులు- 18,446, మహిళలు- 17,984) మునుగోడు- 35,780 (పురుషులు- 18,042, మహిళలు- 35,780) చండూరు- 33,509 (పురుషులు- 16,848, మహిళలు- 16,661) గట్టుప్పల్- 14,525 (పురుషులు- 7,368, మహిళలు- 7,157) నాంపల్లి- 33,819 (పురుషులు- 16,856, మహిళలు- 16,962)మర్రిగూడెం- 28,309 (పురుషులు- 14,230, మహిళలు- 14,078)



## పోలింగ్ ముగిసే వరకు నల్గొండ విడిచి వెళ్లొద్దు..




**హైదరాబాద్** పార్టీ నేతలంతా నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఉండి మునుగోడు ఓటర్లతో టచ్ లో ఉండాలని..స్థానిక నేతలతో సమన్వయం చేసుకుంటూ ఉండాలని ఆదేశించారు సీఎం కేసీఆర్. పోలింగ్ ముగిసే వరకు నల్గొండ విడిచి వేరే ప్రాంతానికి వెళ్లవద్దని ఆదేశించారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచా రం నిన్న సాయంత్రం 6 గంటలకు వచ్చిన సంగతి తెలిసి ందే. ఇక ప్రచారం చేయడంతో డబ్బుల ప్రవాహం కొనసాగుతోంది ఆ నియో జకవర్గంలో. అటు ఎన్ని కల నియమాల ప్రకారం, ఇతర ప్రాంతాల నాయకులు అంతా మునుగోడును వది లేశారు. రేపు మునుగోడు ఉప ఎన్నిక జరగనుంది. గురువారం పోలింగ్ జరగనున్న క్రమంలో పార్టీ నేతలకు సీఎం కేసీఆర్ కీలక ఆదేశాలు జారీ

వివరాలు 2లో..

## అక్కడ మోడీ చేసిందే.. ఇక్కడ కేసీఆర్ చేస్తుండు

ధరణి పోర్టల్‌లో కేసీఆర్ నెంబర్ 1



**హైదరాబాద్** ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణను అడ్డుకొని తీరుతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వెల్లడించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం ఆయన బీహెచ్ఈఎల్, బీఈఎల్ సహా పలు సంస్థల కార్మికులతో ముచ్చటించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ప్రైవేటు పరం చేస్తుందనే భయం కార్మికుల్లో

వివరాలు 2లో..

## ఈవీఎంలలో నోటాతో కలిపి 48 సింబల్స్



**మునుగోడు** మునుగోడు బైపోల్ కోసం ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని అన్నారు. ఇక ప్రతి పోలింగ్ సెంటర్?లో ప్రిసైడింగ్ ఆఫీసర్, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండనున్నారు. కేంద్ర, రాష్ట్ర బలగాలను పోలింగ్ కేంద్రాల దగ్గర మోహరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సెటప్స్ పూర్తయ్యాయని,

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో భారీగా హవాలా డబ్బు స్వాధీనం




**హైదరాబాద్** : నగరంలోని హిమాయత్ నగర్ లో రూ. కోటి 27 లక్షల హవా లా డబ్బును టాస్క్ ఫోర్స్ పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ పి.రాధాకిషన్ తెలిపిన వివరాల ప్రకారం...

వివరాలు 2లో..



## మునుగోడు ఉప ఎన్నికకు భారీ బందోబస్తు

**హైదరాబాద్** మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు కల్పించినట్లురాచకొండ సీపీ మహేశ్ భగవత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మునుగోడులో 35 సున్నితప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలకు అవకాశం ఉన్న కేంద్రాలను గుర్తించామని, రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 2వేల మంది పోలీసులతో బందోబస్తు కల్పించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం తొమ్మిది మంది సిబ్బంది ఉంటారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్న ఆయన.. చెక్ పోస్టులు గురువారం ఎన్నికలు ముగిసే వరకు ఉంటాయని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో హింసకు పాల్పడిన వారిని బైండోవర్ చేశామని, ఇప్పటి వరకు రూ.4కోట్ల నగదును సీజ్ చేసినట్లు వివరించారు. మరో వైపు మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్‌కు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. 2,41,855 మంది ఓటర్లు

వివరాలు 2లో..

## మేం సంయమనం పాటించినా.. బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు



**హైదరాబాద్** మునుగోడు నియోజ కవర్గంలోని పలివెలలో తాము సంయమనం పాటించినా బీజేపీ నేతలు, కార్యకర్తలు దాడికి పాల్ప డ్డారని టీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఈటల రాజేందర్

వివరాలు 2లో..

## ఢిల్లీలో ఒక్కో కార్మికుడికి రూ.5వేల సాయం



**హైదరాబాద్** ఢిల్లీలో చలికాలం తీవ్ర రూపు దాలు స్తోంది. ఇప్పటికే పలు ఉప శమన చర్యలను చేపట్టిన కేజ్రీవాల్ స ర్కార్ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. నిర్మాణ పనులపై నిషేధం ఉన్నందున్న.. కార్మికులకు ఒక్కొక్కరికి

వివరాలు 2లో..



## మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతూ బెదిరిస్తుండ్రు

**నల్గొండ జిల్లా** :టీఆర్ఎస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు మునుగోడులో పాగా వేసి ఓటర్లను, తమ కార్యకర్తలను బెదిరిస్తున్నారని బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. రేపు మునుగోడు బై పోల్ జరగనున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఎవరూ కూడా మునుగోడులో ఉండొద్దని ఈసీ నిబంధనలు చెబుతుంటే... టీఆర్ఎస్ నేతలు మాత్రం మునుగోడును వదలడం లేదని ఆయన మండిపడ్డారు. దీనిపై ఫిర్యాదు చేయడానికి రాజగోపాల్ రెడ్డి కార్యకర్తలతో కలిసి చండూర్ లోని ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్వో లేకపోవడంతో ఆయన కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఈసీ, పోలీసుల తీరుపై రాజగోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. నెల రోజులుగా మునుగోడులో ఉంటూ టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక ప్రజలను మద్యం, డబ్బు పంచుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం మునుగోడును విడిచి వెళ్లకుండా గ్రామాల్లో తిరుగుతూ డబ్బు పంచుతున్నారని ఆరోపించారు. పోలింగ్ సిబ్బంది, పోలీసులు

వివరాలు 2లో..

## ఇక నుంచి 6 పేపర్లతోనే పదో తరగతి ఎగ్జామ్స్



**హైదరాబాద్** : రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విద్యా సంవత్సరం (2022 23) కూడా 11 పేపర్లకు బదులుగా 6 పేపర్లతోనే పరీక్షలు నిర్వహించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కరోనా వల్ల గతేడాది (2022) కూడా 11 పేపర్లకు బదులుగా 6 పేపర్లతోనే పదో తరగతి పరీక్షలు నిర్వహించారు.

వివరాలు 2లో..

## 118జీవోతో మధ్యతరగతి ప్రజలకు మేలు



15 ఏండ్ల పోరాటానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపించింది. ఏండ్ల తరబడి ఆయా కాలనీల్లో నెలకొన్న రిజిస్ట్రేషన్ల సమస్యకు చెక్ పడింది. ఎల్బీనగర్ తో పాటు ఆరు నియోజకవర్గాల్లో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం కోసం జీవో.118 తీసుకొచ్చామని మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ అన్నారు. ఎల్బీనగర్ లోని 36 కాలనీల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రెగ్యులరైజేషన్ కోసం తెచ్చిన జీవోపై న్యాయపరంగా చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ జీవోతో నగరంలోని మొత్తం 44 కాలనీల్లో సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేందుకే మినిమమ్ రిజిస్ట్రేషన్ ఛార్జీ వసూలు చేసే విధంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

వివరాలు 2లో..

## మేం సంయమనం పాటించినా.. బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు

-మొదటి పేజి తరువాయి
ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. నిన్న ప్రణాళిక ప్రకారమే టీఆర్ఎస్ కార్యకర్తలపై బీజేపీ శ్రేణులు రాళ్ల దాడి చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఆయన ధన అహంకారంతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. తమపై దాడి చేయమని ఈటల రాజేందర్ బీజేపీ కార్యకర్తలకు చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. దాడికి కారణమైన ఈటల బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ శ్రేణులు దాడి చేస్తే బీజేపీ కార్యకర్తలకు ఎందుకు గాయాలు కాలేదన్నారు. ఈటల %బూూ% మహేష్ కూడా తమపై రాళ్లు విసిరాడని తెలిపారు. గంజాయి,లిక్కర్ బ్యాచ్ లను వెంటేసుకుని ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం చేశారని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. పలివెలలో జరిగిన దాడికి సంబంధించి ఎన్నికల కమిషన్ కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని.. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికకు భారీ బందోబస్తు

-మొదటి పేజి తరువాయి
తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం అధికారులు ఎన్నికల సామగ్రిని సిబ్బందికి పంపిణీ చేశారు. చండూరులోని డాన్ బోస్కో కళాశాలలో ఎన్నికల సామగ్రిని పంపిణీ జరిగింది. సిబ్బంది ఎన్నికల సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

## ఇక నుంచి 6 పేపర్లతోనే పదో తరగతి ఎగ్జామ్స్

-మొదటి పేజి తరువాయి
నుంచి 6 పేపర్లకే పరీక్ష నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. కరోనా మహమ్మారి కారణంగా విద్యార్థులపై భారం పడకుండా 2021-2022 విద్యా సంవత్సరంలో టెన్త్ పరీక్ష పేపర్లను 11 నుంచి 6కు కుదించారు. గతంలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులను రెండు పేపర్లుగా పరీక్ష నిర్వహించేవారు. హిందీ సబ్జెక్టుకు ఒకే పరీక్ష ఉండేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల ఈ ఏడాది నుంచి ప్రతి సబ్జెక్ట్ కు ఒకటే పేపర్ ఉండనుంది.

## మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతూ బెదిరిస్తుండ్రు

-మొదటి పేజి తరువాయి
టీఆర్ఎస్ నేతలకు మద్దతు పలుకుతున్నారని ఫైర్ అయ్యారు. మునుగోడులో ఉన్న ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులను తక్షణమే బయటకు పంపాలని, కేంద్ర బలగాలను మునుగోడుకు రప్పించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ ముగిసే వరకు నల్గొండ విడిచి వెళ్లొద్దు..

-మొదటి పేజి తరువాయి
చేశారు. జిల్లా విడిచి వెళ్ళవద్దని నేతలు అప్పగించిన ప్రాంతంలోని ఓటర్ల ఫోన్ నంబర్లను సేకరించి వారితో మాట్లాడాలని సూచించారు. పోలింగ్ ముగిసే వరకు స్థానిక క్యాడర్, ఓటర్లతో టచ్ లో ఉండాలని, వాళ్లు వేరే పార్టీ వైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని నేతలకు కేసీఆర్ తెలిపారు.

## 118జీవోతో మధ్యతరగతి ప్రజలకు మేలు

-మొదటి పేజి తరువాయి
ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. ప్రజా సంగ్రామ యాత్రలో అక్కడి ప్రజలు తనకు గోడును వెళ్లబోసుకున్నారని ఆయన తెలిపారు. జీవో 118ని వెంటనే అమలు చేయకపోతే తీవ్ర పరిణామాలుంటాయని బండి సంజయ్ హెచ్చరించారు. పరుగులు పెడుతున్నాయని మంత్రి కేటీఆర్ చెప్పారు. 8 ఏండ్ల క్రితం ఎల్బీనగర్ చౌరస్తా ఎట్లా ఉండే..ఇప్పుడు ఎట్లా ఉందో ఒక్కసారి ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు 12 వందల కోట్ల రూపాయలతో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ లు నిర్మించామన్నారు. తాగునీటి కోసం రూ. 400 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారంపై.. సరూర్ నగర్ స్టేడియంలో మన నగరం కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చుట్టూ రెక్కీ

హైదరాబాదులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. విశాఖ సంఘటన తరువాత పవన్ కళ్యాణ్ ఇల్లు, పార్టీ కార్యాలయం దగ్గర సందేహాస్పదంగా వ్యక్తులు తచ్చాడుతున్నారు. ఆయన ఇంటి నుంచి బయటకు వెళుతున్నప్పుడు, తిరిగి వస్తున్నప్పుడు వాహనాన్ని అనుసరిస్తున్నారు. కారులోని వ్యక్తులు పవన్ కళ్యాణ్ వాహనాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. అనుసరిస్తున్నవారు అభిమానులు ఎంత మాత్రం కాదు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత రక్షణ సిబ్బంది ఇదే చెబుతున్నారు. వారి కదలికలు అనుమానించే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కారులోనూ, మంగళవారం నాడు ద్విచక్రవాహనాలపై అనుసరించారు. సోమవారం అర్ధరాత్రి కూడా ముగ్గురు వ్యక్తులు పవన్ కళ్యాణ్ ఇంటి వద్దకు వచ్చి గొడవ చేశారు.

ఇంటికి ఎదురుగా వారు కారు ఆపారు. సెక్యూరిటీ సిబ్బంది నివారించబోగా బూతులు తిట్టారు. పవన్ కళ్యాణ్ ని దుర్భాషలాడుతూ గొడవ చేశారు. సిబ్బందిని కవ్వించి రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. ఆయినా సిబ్బంది సంయమనం పాటించారు. ఈ సంఘటనను వీడియో తీసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# కేసీఆర్ అధికారంలోకి వచ్చాక రాజకీయాలు దిగజారాయి

దేశంలో ఖరీదైన ఎన్నికలు ఎక్కడ జరుగుతాయంటే తెలంగాణలో జరుగుతాయన్న పరిస్థితి కేసీఆర్ తీసుకొచ్చారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణలో ఎప్పుడూ లేని రాజకీయ పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు సొంత ఆలోచనలు ఉండొద్దని..బానిసలుగా మార్చుకునే ప్రయత్నం చేశారన్నారు. గతంలో అటుకులు బుక్కి...ఉపాసం ఉండి ఎన్నికల్లో గెలిచామని చెప్పే కేసీఆర్..ఇప్పుడు ఎన్నికల్లో గెలిచేందుకు డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని మండిపడ్డారు. హుజురాబాద్ ఉప ఎన్నికలో గెలిచి ఏడాది పూర్తయి సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడారు.

తెలంగాణ ఆత్మగౌరవం గెలిచిన రోజు...

2021 ఏప్రిల్ 31న తనను అక్రమంగా టీఆర్ఎస్ నుంచి బయటకు పంపించారని ఈటల రాజేందర్ అన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఆరు నెలల తర్వాత హోరాహోరీ ఎన్నికల్లో 2021 నవంబర్ 2న హుజురాబాద్ ప్రజలు తనను ఆశీర్వదించారని చెప్పారు. 2021 నవంబర్ 2 తెలంగాణ ఆత్మగౌరవం గెలిచిన రోజని చెప్పారు.



హుజురాబాద్ ప్రజలు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన రోజు అని వెల్లడించారు. హుజురాబాద్ ఎన్నికల్లో తాను గెలిచాక..ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు దీపావళి పండగ చేసుకున్నారని చెప్పారు. న్యాయం గెలిచింది..హుజురాబాద్ ఉప ఎన్నికల్లో అధర్మం, దౌర్జన్యం, దుర్మార్గం మీద న్యాయం, ధర్మం గెలిచిందని ఈటల రాజేందర్ అన్నారు. డబ్బులు సంచులు, అధికారం, మద్యం ప్రజల విశ్వాసం ముందు చెల్లవని హుజురాబాద్ ప్రజలు తేల్చి చెప్పారన్నారు. అహంకారం, దౌర్జన్యం, దుర్మార్గాన్ని బొంద పెట్టే శక్తి ప్రజలకు మాత్రమే ఉంటదని చాటి చెప్పారని వివరించారు.

# హైదరాబాద్‌లో భారీగా హవాలా డబ్బు స్వాధీనం

-మొదటి పేజి తరువాయి
హవాలా డబ్బు చేతులు మారుతోందన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ సెంట్రల్ జోన్ ఎస్ఐ సాయికిరణ్ నేతృత్వంలోని బృందం హిమాయత్ నగర్ లిబర్టీ క్రాస్ రోడ్స్ లో తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలోనే వారికి TS08HP3299 నెంబర్ గల హోండా యాక్టివా స్కూటీలో రూ.కోటి 27 లక్షలు లభించాయి. స్కూటీ ఓనర్ కె.ఫణికుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. మన్నె శ్రీనివాస్ అలియాస్ శ్రీను అనే వ్యక్తి వద్ద తాను కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తున్నానని నిందితుడు ఫణికుమార్ తెలిపాడు. మన్నె శ్రీనివాస్ నుంచి రూ.70 లక్షలు, సి.విశ్వనాథ్ చెట్టి నుంచి రూ.57 లక్షలు వసూలు చేసినట్లు నిందితుడు ఫణి కుమార్ తెలిపాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా మన్నె శ్రీనివాస్, విశ్వనాథ్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే వాళ్లు ఆ డబ్బుకు సంబంధించిన ఆధారాలు చూపించలేదని పోలీసులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిందితులు ముగ్గురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గుండాయిజం పాలన మానుకోవాలి



టీఆర్ఎస్ నాయకులు గుండాయిజం పాలన మానుకోవాలని బీజేపీ మర్పల్లి మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ అన్నారు. మునుగోడు లో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా వెళ్లిన ఈటెల రాజేందర్ పైన టీ ఆర్ ఎస్ పార్టీ గుండాలు దాడి చేయడం జరిగింది. నిరంకుశ ప్రజా వెతిరేక పాలనను ఖండిస్తూ మర్పల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ టీ అర్ ఎస్ పార్టీ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజాస్వామిక పద్ధతిలో గెలిచి చూపించాలని, గుండా రాజకీయాలతో కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్.రమేశ్వర్ రెడ్డి మరియు బీజేపీ పెద్దమొత్తంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఈవీఎంలలో నోటాతో కలిపి 48 సింబల్స్

-మొదటి పేజి తరువాయి
లైవ్ సిగ్నల్ అందుబాటులోకి వచ్చిందని వికాస్ రాజ్ చెప్పారు. ప్రతి చోట కొన్ని ఈవీఎంలను రిజర్వ్?లో పెట్టామన్నారు. ఈసారి అభ్యర్థులు ఎక్కువగా ఉండడంతో మూడు బ్యాలెట్ యూనిట్లను వాడుతున్నారని తెలిపారు. సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు సీఈవో తెలిపారు. 47 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. నోటాతో కలిపి 48 సింబల్స్ ఈవీఎంలలో ఉండనున్నాయి. 50 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములను ఏర్పాటు చేశామని సీఈవో వెల్లడించారు. ఈవీఎంలలో సమస్యలు వస్తే వెంటనే సరి చేసేందుకు BHEL నుంచి 28 మంది ఇంజినీర్లను నియోజకవర్గంలో అందుబాటులో ఉంచనున్నారు. పోలింగ్ స్టాఫ్?ను కూడా రిజర్వ్?లో పెట్టారు. ఉదయం 6 గంటలకు మాక్ పోలింగ్ ఉండనుంది. 47 మంది అభ్యర్థులు ఉండడంతో మాక్ పోల్ టెస్ట్ చేసి, వీవీపాట్ క్లియర్ చేయాలంటే కొంత సమయం పట్టనుంది. అందువల్ల పోలింగ్ ఏజెంట్లు ముందుగానే రావాలని వికాస్ రాజ్ కోరారు. 2600 మంది పోలీసులు, 15 కంపెనీల కేంద్ర బలగాలు భద్రతా ఏర్పాట్లలో ఉండనున్నాయి. 298 కేంద్రాల్లో పోలింగ్?ను కంట్రోల్ రూమ్ నుంచి ఈసీ పరిశీలించనున్నారు. హై ప్రొఫైల్ ఎలక్షన్ కావడంతో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను పెట్టామని ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు 8 కోట్ల 2 లక్షల విలువైన క్యాష్, లిక్కర్, గోల్డ్ వంటివి పోలీసుల తనిఖీల్లో దొరికాయి. 5 వేల లీటర్లకు పైగా లిక్కర్ సీజ్ చేశారు. 870 మందిని బైండోవర్ చేయగా.. ప్రతి గ్రామాల్లో ఓటర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఢిల్లీలో ఒక్కో కార్మికుడికి రూ.5వేల సాయం

-మొదటి పేజి తరువాయి
రూ.5000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు కార్మికులకు సహాయం అందించాలంటూ కార్మిక మంత్రి మనీష్ సిసోడియాను ఆదేశించారు. కాలుష్య స్థాయి అధ్వాన్నంగా ఉండటంతో, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో అవసరమైన ప్రాజెక్టులు మినహా నిర్మాణ, కూల్చివేత కార్యకలాపాలపై నిషేధం విధించారు. దీని వల్ల పనులు లేక ఇంటి వద్దే ఉంటున్న కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలని కేజ్రీవాల్ నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ వాహనాలే ఢిల్లీలో కాలుష్యానికి కారణమవుతున్నాయని ఇప్పటికే ఆప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. వీలైనంత వరకు ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని సూచించింది. ప్రైవేట్ వాహనాల్లో ఆఫీస్‌లకు రావడాన్ని తగ్గించాలని చెప్పింది. ఢిల్లీ పరిధిలో కాలుష్య తీవ్రతను స్టేజ్-2గా ప్రకటించారు. ఇంకా కొద్ది రోజులు పరిస్థితులు ఇలాగే ఉంటే.. రెస్టారెంట్, హోటల్స్‌లో బొగ్గు, కట్టెలు కాల్చడంపైనా నిషేధం విధించనున్నారు. మొత్తం నాలుగు స్టేజ్‌లుగా కాలుష్య తీవ్రతను విభజించి, దానికి తగ్గట్టుగా తీసుకోవాల్సిన చర్యలను ప్రభుత్వం సూచించనుంది.

# అక్కడ మోడీ చేసిందే.. ఇక్కడ కేసీఆర్ చేస్తుండు

-మొదటి పేజి తరువాయి
ఉందన్నారు. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ లో ఉన్న కొన్ని సంస్థలను కొంతమంది వ్యాపారస్తులకు కట్టబెట్టాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, ఎల్ ఐసీ, టెలికాం, పైప్ లైన్స్ ఇలాంటి ఎన్నో విభాగాలను కేంద్రం ప్రైవేటుపరం చేసిందని విమర్శించారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేసే వరకు దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా రైతులు పోరాటం చేసిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని రాహుల్ సూచిం చారు. ఎలాంటి భయం వద్దని..ప్రైవేటు పరం చేయనీయ కుండా కాంగ్రెస్ అడ్డుకుంటుందని హామీ ఇచ్చారు.

**భయాందోళనలు నెలకొనాలనే ఉద్దేశంతో...**

దేశంలో భయాందోళనలు నెలకొనేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నాలు చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం దేశ ఆర్థిక వ్యవస్థను కూలగొట్టారని విమర్శించారు. ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, చిన్న వ్యాపారస్థులు, చిన్న పరిశ్రమలు, పెద్ద కంపెనీలు, నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు రాకుండా చేశారన్నారు. నోట్ల రద్దుతో చిన్న మధ్య తరగతి, వ్యవసాయ కార్మికులపై మొదట దెబ్బ కొట్టారని వివరించారు. తప్పుడు జీఎస్టీ తీసుకొచ్చి.. ఇతర రంగాలను చావు దెబ్బ కొట్టారని తెలిపారు. దీని ఫలితంగా దేశంలో నిరుద్యోగం, ఉపాధి లేకుండా పోయిందన్నారు. గతంలో కర్ణాటకలోని బళ్లారిలో 4 లక్షల మంది జీన్స్ రంగంలో ఉపాధి పొందేవారని రాహుల్ గుర్తు చేశారు. నోట్ల రద్దు, తప్పుడు జీఎస్టీ తీసుకురావడంతో 40 వేల మంది మాత్రమే ఇప్పుడు అక్కడ పని చేస్తున్నారని వెల్లడించారు. దేశంలోని ప్రతి రాష్ట్రం.. ప్రతి నగరంలో ఇలాంటి పరిస్థితే ఇప్పుడు నెలకొందన్నారు.

**ధరణి పోర్టల్ లో మొదటి స్థానంలో కేసీఆర్**

ప్రధాని మోడీ ఏం చేస్తున్నారో తెలుసుకొని.. అదే విధంగా సీఎం కేసీఆర్ చేస్తుంటారని రాహుల్ గాంధీ విమర్శించారు. సాయంత్రం ధరణి వెబ్ పోర్టల్ ఓపెన్ చేసి భూములు ఎవరు కొన్నారు ? ఎవరు అమ్మారు అని సీఎం కేసీఆర్ చెక్ చేసుకుంటారన్నారు. ధరణి పోర్టల్ లో మొదటి స్థానంలో కేసీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. ఉదయం లేచి ఏ ప్రాజెక్టు రీ కన్ స్ట్రక్షన్ చేయాలి ? కమీషన్ ఎక్కడి నుంచి వస్తుందనే దానిపై దృష్టి పెడుతారని విమర్శించారు. కమీషన్ల సొమ్మంతా సీఎం కేసీఆర్ కుటుంబానికే పోతోందన్నారు.

## కేసీఆర్ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు

తెలంగాణ ఉద్యమ సమయంలో తనకు ఉద్యమం తప్ప ఏదీ వద్దన్న కేసీఆర్.. ఇప్పుడు కుటుంబం మొత్తానికి పదవులు ఇచ్చాడని వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎనిమిదేళ్లుగా సీఎంగా ఉన్న కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు ఏమీ చేయకపోగా.. నాలుగు లక్షల కోట్ల అప్పు తెచ్చారని విమర్శించారు. వైఎస్ ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ ఉండేదని.. ఇప్పుడు కేసీఆర్ పాలనలో అవేమీ లేవన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి ఎందుకు చేయలేదన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రజా ప్రస్థానం పాదయాత్రలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తిప్పన్నపేట, పోలాస, అనంతారం, కాళేశ్వరం ప్రాజెక్టుతో రూ.70వేల కోట్లు దోచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు స్కూటర్ లో తిరిగే కేసీఆర్.. తెలంగాణ ఖజానాను కొట్టగొట్టి విమానాలు, హెలికాప్టర్లు కొంటున్నాడని అన్నారు. తెలంగాణలో మళ్లీ రాజశేఖర్ రెడ్డి పాలన తీసుకురావడానికే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పెట్టామని షర్మిల చెప్పుకొచ్చారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
3 నవంబర్ 2022
www.subhatelangana.in



# ఈటేల రాజేందర్ పై దాడికి పాల్పడిన గులాబీ గుండాల ను వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ నిరసన-రాస్తారోకో

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మునుగోడు మండలం లోని పలిమెల గ్రామంలో ప్రచారం చేస్తుంటే అధికార పార్టీ నేతలు గులాబి గుండాలు దాడికి పాల్పడి వాహనాలు ధ్వంసం చేసి చాలా మంది కార్యకర్తల పై రాళ్ళు,కర్రలతో దాడికి పాల్పడి ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేశారని, దాడికి పాల్పడిన గులాబీ గుండాల ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ ఈటెల రాజేందర్ పై దాడి తో కేసీఆర్ కొరివి తో తల గోక్కోవడమేనని తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈటెల రాజేందర్ నాయకత్వంలో బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు అని తట్టుకోలేక ఓటమి భయంతో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లు ప్రత్యక్షంగా దగ్గరుండి మరీ ఈటెల పై దాడికి గులాబీ గుండాల ను పురిగొల్పారనీ తెలిపారు. ఈటెల పై దాడి ప్రజాస్వామ్య వ్యవస్థ కు మాయని మచ్చ అని తెలిపారు.ఈటెల పై దాడి బడుగు బలహీన వర్గాల పై దాడి గా ప్రజలు భావిస్తున్నారు అని,తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు.అగ్రవర్ణాలైన కేసీఆర్, కేటీఆర్,పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర రావు,పెద్ది సుదర్శన్ రెడ్డి లు బడుగు బలహీన వర్గాల కు చెందిన ఈటెల రాజేందర్ పై కక్ష కట్టి భౌతిక దాడుల కు పురిగొల్పుతున్నారని ,ఇది ముమ్మాటికీ బిసి లపై దాడిగానే భావిస్తున్నామని తెలిపారు.ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమనీ అంత మాత్రాన భౌతిక దాడుల కు దిగడం సరికాదని తెలిపారు.అధికార పార్టీ మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బు, మద్యం, విచ్చలవిడిగా ఖర్చు చేసినా ప్రజలు మాత్రం టీఆర్ఎస్ ను నమ్మడం లేదని ప్రజలంతా స్పష్టం గా బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారు అని తట్టుకోలేక ఓటమి భయంతో ఈభౌతిక ధాడులకు పాల్పడుతూ ప్రజలను, బీజేపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, గులాబీ గుండాలు కర్రలు పట్టుకుని రాళ్ళతో దాడి చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తూ ,అధికార పార్టీ కి కొమ్ముకాయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,బిసి మోర్చా రాష్ట్ర నాయకులు జలగం వెంకన్న, అలిసేరి రవిబాబు,బొమ్మనబోయిన కుమార్,పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, కాగు నవీన్,గట్ల భరత్, నూకల నవీన్,నడిగడ్డ సందీప్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు..



# గిరిజన ఆశ్రమ పాఠశాలాల డైలీ వెజ్ వర్కర్ల సమ్మె ఐదో రోజు చేరుకుంది....

- గిరిజన ఆశ్రమ పాఠశాల దినసరి ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి.....
- ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి



మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు గత ఐదు రోజులుగా జిల్లా కార్యాలయం ముందు నిరసన సమ్మె సాగిస్తున్నారు ఆ సమ్మెకి ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మద్దతు తెలిపింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా డైలీ వేసి వర్కర్లతో శ్రమ దోపిడి చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని వారు కోరుతున్న డిమాండ్లన్నీ న్యాయబద్ధమైనవనీ వాటిని వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు..

## గార్ల ఎంపీపీ, ఎండిఓ, పై ఆరోపణలు అర్ధం పర్థం లేనివి

### ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ వివరణ




రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులు ప్రజాప్రతినిధుల తీర్మానాల మేరకు కేటాయింపులు ఉంటాయని ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ కట్టెపోయిన శ్రీనివాస్ తో పాటు ఎంపీపీ శివాజీ చౌహాన్ పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ అర్థం పడటం లేనివని వివరించారు. స్థానిక మండల పరిషత్ రూ 21 లక్షల నిధులలో రూ.ఆరు లక్షలను మండల ప్రజా పరిషత్ కార్యాలయ డ్యామేజ్ అయినటువంటి టాయిలెట్స్ రూమ్స్ సీలింగ్ తదితర మరమ్మత్తుల కోసం ఆనాటి సమావేశంలో హాజరైన ఏడుగురు మెజారిటీ ఎంపిటీసీల తీర్మానాల ఆమోదం ప్రకారం కేటాయించమన్నారు. సమావేశానికి రాని ఎంపీటీసీలకు ఫోన్లు చేసి వివరించడం జరిగిందని వారు ఆమోదించినట్లు కూడా ఎంపీపీ తెలిపారు. మిగిలిన రూ 15 లక్షలను ఆయా గ్రామ పంచాయతీలలో పనుల నిమిత్తం పార్టీలకు అతీతంగా ఎంపిటీసీలకు తీర్మానాల మేరకు కేటాయింపులు ఉంటాయన్నారు. మండల పరిషత్ మరమ్మతుల కోసం ఆరోపించిన విధంగా రూ 8 లక్షలు కేటాయించలేదని, కేవలం రూ 6 లక్షలు మాత్రమే కేటాయించామని స్పష్టం చేశారు. నాపై ఆరోపణ చేసిన ఎంపిటిసి పరిధిలో గతంలో అదనంగా నిధులు కేటాయించడం జరిగిందని ఎంపీపీ అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేయటం సహేతుకం కాదని నిజ నిజాలు నిర్భయంగా మాట్లాడాలని ఎంపిపి శివాజీ చౌహాన్ తెలిపారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారం కోసం ఫోన్ చేసినప్పుడు లిఫ్ట్ చేయాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు విజ్ఞప్తి చేశారు

# హాస్టల్ డైలీ వర్కర్లను వెంటనే క్రమబద్ధీకరించాలి



- గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలో అర్హులైన డైలీ ఇమేజ్ వర్కర్లను క్రమబద్ధీకరించాలి
- టిడిపి నేత ముద్రగడ వంశీ డిమాండ్

ఇల్లందు: రాష్ట్రంలో గిరిజన మరియు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను వెంటనే క్రమబద్ధీకరించాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ డిమాండ్ చేస్తూ,తమను క్రమబద్ధకరించాలని చాలా రోజుల నుండి నిరసన తెలియజేస్తున్న వర్కర్లకు ముద్రగడ వంశీ తన సంఘీభావాన్నితెలియజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తమ శ్రమను నమ్ముకున్న డైలీ వర్కర్లను పర్మిట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తు చేశారు మరియు పర్మినెంట్ అవకాశం లేని వర్కర్లకు టైం స్కేల్ ఇస్తూ 30% పి ఆర్ సి కలుపుతూ అని జిల్లాలో ఉన్నా డైలీ వేజ్ వర్కర్లకు సమానంగా ప్రతి నెల 5వ తేదీలోగ జీతాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు చాలా రోజుల నుండి వారు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, 12 నెలల జీతాలు రాక ఇబ్బంది పడుతున్నా వారికి కేవలం 3నెలల జీతాలను మాత్రమే ప్రభుత్వం ఇచ్చిందని ఇలా సంవత్సరాల కాలాలపాటు జీతాలు ఇవ్వకుంటే వారి జీవితలు ఎలా సాగుతాయని వారి ఆవేదనను ప్రభుత్వం పాటించుకోకుండా వర్కర్ల జీవితాలతో ఆటలు ఆడుతుందని ఆయన మండిపడ్డారు. ఉప ఎన్నికల పై ఉన్నా శ్రద్ధ తెలంగాణా ప్రజల బిడ్డలపై ప్రభుత్వానికి లేదని, అలాగే ఉప ఎన్నికల్లో 100ల కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వం, డైలీవర్కర్స్ లా జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని విమర్శించారు. ఇప్పటికీ ఐనా వర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలంటూ లేదంటే వర్కర్లందరిని కదిలించి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా పోరాటాలు చేస్తామని హితావు పలుకుతూ వర్కర్లకు అండగా నిలుస్తామని తెలియజేశారు.

# రామాచారికి కుటుంబానికి ఆర్థిక సహాయం

- సురక్ష సేవా సంఘం
- రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీశంకర్ యాదవ్



అబ్దుల్లాపూర్మెట్ పరిధిలోని జన్నుర్మ్ కాలనీలో వీరాచారి అను భవన నిర్మాణ కార్మికుడుగా పని చేసే వ్యక్తి. తనకి ఒక గుత్తేదారు పని ఉందని పక్క రాష్ట్రానికి తీసుకెళ్లాడు.పని చేస్తుండగా మూడవ అంతస్తునుండి జారి కింద పడ్డాడు.నడుము,చేతులు, రెండు కాళ్లు విరిగాయి. పనికి పెట్టుకున్న కాంట్రాక్టర్ పరారయ్యాడు.చాలా కష్టపడి తల్లి వద్దకు చేరుకున్న. వీరచారి ప్రస్థుతం కదల లేని స్థితిలో మంచానికి పరిమితమై వీపులో పుండ్లు పడ్డాయి. వైద్యానికి డబ్బులు లేక,తినడానికి ఏమీ లేక అతని తల్లి దిక్కుతోచని స్థితిలో ఉంది. ఆసరాగా ఉన్న కొడుకు మంచానికి అయ్యేసరికి ఆ ఒంటరి వృద్ధురాలి కి ఏం చేయాలో అర్థం కాలేదు. విషయం తెలుసుకున్న సురక్ష సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి,దాతల నుండి విరాళాలు సేకరించి. వీరాచారి తక్షణ వైద్యానికి 5000/- చేతి ఖర్చులకు, నెలకి సరిపడా కిరాణా సామాను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీశంకర్ యాదవ్, సలహా దారుడు నాగవల్లి యాదగిరి,సభ్యులు యోహాను,సోమేశ్, శ్రీనివాస్ సాగర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు పీర్జదిగుడా నగరం



పీర్జదిగుడా నగర పాలక పరిధిలోని పీర్జదిగుడా కామన్ నుండి పర్వతపూర్ వరకు గల ప్రధాన రోడ్ విస్తరణ పనులు 4 వ డివిజన్ పరిధిలో మొదలై శరవేగంగా జరుగుతున్నాయి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారం అవుతుంది అట్టి రోడ్ విస్తరణ పనులను బుధవారం నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ 4 వ డివిజన్ కార్పొరేటర్ యసారం మహేశ్వరి మహేష్ మునిసిపల్ కమిషనర్ రామకృష్ణ రావు కో ఆప్షన్ సభ్యులు ఇఫ్రాన్ టి ఆర్ ఎస్ నాయకులు పాశం బుచ్చి యాదవ్ ఆర్ అండ్ బి ,మున్సిపల్ అధికారులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి హ్యూమన్ రైట్స్ డిమాండ్



**మహబూబాబాద్ జిల్లా** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పరిధిలోని స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ మానవ హక్కుల న్యాయ సేవ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ వారు కమిటీ సభ్యులతో నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాలలో ధరూర్ మండలం డ్యాము రేవులపల్లి గ్రామంలో, రెండు రోజుల క్రితం జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేశారు, వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ప్రపంచ దేశాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూజిస్తున్నారని అన్నారు కానీ మనదేశంలో పుట్టిన మహానేతకు అవమానం జరగడం సిగ్గుచేటు అని అన్నారు, ఈ కార్యక్రమంలో మహబూబా జిల్లా ప్రతినిధి గొల్లపల్లి మహేష్ జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్ రాష్ట్ర ట్రెజరీ శ్రీరామ్ నవీన్ మండల కమిటీ ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్, మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వేర్పుల మహేష్, మండల కమిటీ మెంబర్ నరేష్ సైదులు, పాలకుర్తి నియోజకవర్గం గార రాజశేఖర్, వెంకటేశు, తుంగతుర్తి మండల కమిటీ మెంబర్ సిహెచ్ యశ్వంత్,తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం హాస్టల్ ముందు దినసరి ఉద్యోగుల సమ్మె

- హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అర్హులైన డైలీ వేజ్ వర్కర్లకు రెగ్యులరైజ్ చేయాలి





టేకులపల్లి: మండలంలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాల ముందు డైలీ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం దీక్షకు కూర్చున్నారు అర్హులైన దినసరి వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని రెగ్యులరైజ్ చేయాలని అరువులు కానీ వారందరికీ టైం స్కేల్ ఇవ్వాలని మరియు 30% పిఆర్సి కలుపుతూ ఐదో తారీకున నెల జీతం చెల్లించాలని డైలీ వేజ్ ఉద్యోగులు చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సెలవులతో కూడిన 12 నెలల వేతనాన్ని ఇవ్వాలని స్త్రీలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిగణలకు తీసుకొని దినసరి కార్మికులు సమ్మె చేస్తున్నారు ఈ కార్యక్రమంలో నాగులు వెంకట్రాం శ్రీను ఎర్రమ్మ బాలమ్మ ధనమ్మ మరియు ఇతరులు ఉన్నారు

# కెసిఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం

- ఇల్లందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు
- ఈటెల రాజేందర్ పై దాడికి పాల్పడిన టిఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి.



ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండల బిజెపి పార్టీ నాయకులు నిన్నటి మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా పులివెందుల గ్రామంలో బిజెపి పార్టీ నాయకులు అయిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రచారం నిర్వహిస్తుండగా వారిపై దాడిచేసి పలు వాహనాలను ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ గుండా నాయకులతో ధ్వంసం చేపించినందుకు నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమమును ఇల్లందు పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదని తెలుపుతూ , దాడులకు ప్రతి దాడులు బిజెపి పార్టీ నాయకులు కూడా చేయగలరని అది ప్రజాస్వామ్య విరుద్ధమని తెలుపుతూ కేవలం టిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో ,అసహనంతో దాడులకు పాల్పడుతున్నారని తెలిపి అటువంటి దాడులను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేస్తూ, ఒక ఉపఎన్నిక స్థానంకోసం టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి ,మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చైర్మన్లు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం పనిచేస్తుందంటేనే టిఆర్ఎస్ పార్టీ నైతికంగా ఓటమిని ఒప్పుకున్నట్లే అని,టిఆర్ఎస్ పార్టీ ఎన్ని దాడులు,కుట్రలు చేసిన బిజెపి పార్టీఅభ్యర్థి కొమిటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఎవరు కూడా ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బలగాని గోపికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రనాయక్ ,జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, మండల అధ్యక్షుడు రామచందర్, మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ, రజత్ కోరి, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కార్మికుల కష్టాల్లో పెద్దకొడుగా నిలబడుతున్న టి.ఆర్.ఎస్.కే.వి.

# కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్.



కార్మికుడి కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేస్తున్న రవి సింగ్ బృందం.

**కుత్బుల్లాపూర్** : రాష్టంలో కార్మికులకు ఏ కష్టం వచ్చిన తాను ముందుంటానని టి.ఆర్.ఎస్.కే.వి.కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్.
అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ కాలనీలో గత కొన్నేళ్ల నుంచి నివాసం ఉండే సత్యనారాయణ, శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన వ్యక్తి. ఇతను మెడికల్ షాప్ పైన నేమ్ ప్లేట్ బోర్డ్ వెల్డింగ్ చేసి అమర్చే సమయంలో లో పక్కన ఉన్న విద్యుత్ తీగలును చూసుకోకుండా వెల్డింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు తగలడంతో కిందపడిపోవడం జరిగింది. వెంటనే అక్కడ ఉన్న స్థానిక ప్రజలు తనను ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి పూర్తిగా చేతులకు గాయపడతంతో రెండు చేతులు తీసేయడం జరిగింది. ఇతనికి భార్య ఒక పాప ఉన్నారు. దీంతో వారి కుటుంబం గడవడానికి కష్టంగా మారిందని. సోషల్ మీడియా ద్వారా యూట్యూబ్ ఛానల్ ద్వారా తన కుటుంబాన్ని ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి ఆదుకోవాలని బాధితుడు సత్యనారాయణ, వీడియోలో వేడుకోవడం చూసి తన మనస్సు చలించిందని వెంటనే స్పందించి ఎలాగైనా ఆ వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలని ఒక మంచి ఆలోచనతో వారి ఇంటి వద్దకు బయలుదేరి వెళ్లి వారి కుటుంబ గడవడానికి తన వంతు సహాయంగా మానవతా దృక్పధంతో ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. . సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కార్మిక నాయకుడు రవి సింగ్, కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి, సంతోష్ గౌడ్, మనోజ్ కుమార్, దేవేందర్ సింగ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు

## పక్కదారి పడుతున్న హెచ్ పి గ్యాస్



- విచ్చల విడిగా ఇండ్లకు ఉపయోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్...
- రోజు రోజుకు పెరిగి పోతున్న సిలిండర్ ధర...
- సామాన్యుడికి పెనుభారం గా మారిన గ్యాస్ సిలిండర్ ధర...
- హోటల్ కి, వెల్లింగ్ పనులకి, 5కేజీ సిలెండర్ కి... అధికంగా వాడకం...
- డెలివరీ బాయ్ లే కీలక పాత్ర...
- అదనంగా వసూళ్ళు....
- హెచ్.పీ గ్యాస్ డొమెస్టిక్ గ్యాస్ వాడకం పై అధికారులు దాడులు కొనసాగితే.... కోకొల్లలు గా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ వాడకం తేట తెల్లం అయ్యేను...
- సామాన్యుడి దగ్గర అధిక వసూలు చేస్తున్న ఆదిశగా చర్యలు తీసుకొని అధికార యంత్రాంగం
- ఇష్టానుసారంగా అక్రమవ్యాపారం
- పట్టించుకోని అధికారులు...
- వ్యాపార దారులకు కమర్షియల్ సిలిండర్ నే వాడాలి...
- కానీ తక్కువ ధరకుడొమెస్టిక్ సిలిండర్ రావడంతో అధికంగా చిరు వ్యాపారలుతో పాటు పెద్ద పెద్ద హోటల్స్ ఇతరులు కూడా వాడకం అధికంగా చేస్తూ ఉన్నారు అని విమర్శలు వినిపిస్తున్నాయి...
- సర్వీస్ ఛార్జీల పేర్లు లతో అధిక వసూలు చేస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి...
- ఇష్టానుసారంగా... గ్యాస్ డెలివరీ బాయ్ దుకాణదారులకు డీల్ కుదుర్చుకొని అందజేస్తున్నారని ఆరోపణలు అధికంగా ఉన్నాయి..

## హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాధుల నివారణక్కె మందుల కిట్లు పంపిణీ


ఉన్నతమ్మెన జీవనం ఆరోగ్యకరమ్మెన అలవాట్లు పాటించాలని స్థానిక డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం %అషీ% కార్యక్రమాల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వ్యాధులకు గురైన వారికి ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు అంతేకాకుండా రక్తపోటు మరియు షుగర్ కు సంబంధించిన ఈ కిట్స్ లో నెలకు సరిపడే విధంగా వాడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వాణిశ్రీగారితో తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ మహాసభ అధ్యక్షులు కాసానిని కలిసిన ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం సభ్యులు



**కుత్బుల్లాపూర్** : ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బీసీ మహాసభ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ని బాచుపల్లిలోని తన నివాసంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడుముదిరాజ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం నూతన కార్యవర్గం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వీరేష్ ముదిరాజ్ ను శాలువాలతో సత్కరించి,పూల మాలలు వేసి సన్మానించారు.ఈ సందర్బంగా వీరేష్ ముదిరాజ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసాని రంజిత్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు భాన్స్వాడ వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు జెల్ల శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కావలి



చంద్రమోహన్ ముదిరాజ్, కార్యదర్శులు నిరుడి శివ ముదిరాజ్, ఎస్. సాయి ముదిరాజ్ పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులు పంచనామా చేసి స్వాదీన పర్చిన సాగు భూమి



- సాగు భూమిలో వరి పంట ధ్వసం చేసిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి
- ఆదివాసి మహిళారైతు చుంచు రామాంజలి

**హైదరాబాద్** మహబూబాబాద్ జిల్లా బయ్యారం: మండలంలోని ఇర్సు లాపురం రెవిన్యూ పంచాయితి పరిదిలో సర్వే నెంబరు 286 లో 1 -- 05 ఎకరాలు గిరిజనేతర రైతు ఆదివాసి మహిళా రైతు చుంచు రామాంజలి తమ వారసుల భూమి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆక్రమణకు గురి అయిందని, తాము సాగు చేసిన వరి పంటను గడ్డి మందు స్ప్రే చేసి ధ్వసం చేశారని బుదవారం ఆరోపించారు . ఈసందర్భంగా మాట్లాడుతూ 2015 సం,,లో రెవిన్యూ రికార్డుల ప్రకారం 286 సర్వే నెంబరు 1%--%05 విస్తీర్ణంగల భూమి తమ వారసుల భూమి అంటూ రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి తమకు



అనుకూలంగా రెవిన్యూ అధికారులు ఆర్డిఓ , ఐటిడిఏ పిఓ కోర్టులో తమ వాదనలు వినిపించామని దానికి అనుగుణంగా జిల్లా, మండల రెవిన్యూ అధికారులు 2017 సం,,లో అమకు అనుకూలంగా తీర్పు అనుసరించి భూమి మోకా వద్ద అప్పటి రెవిన్యూ అధికారులు సందర్శించి పంచనామా చేసి భూమిని స్వాదీన పర్చడం జరిగిందని తెలిపారు . 2017 సం,, నుండి 2021 వరకు భూమిని సాగు చేస్తున్నామని తెలిపారు . కొంత మంది టిఆర్ ఎస్ నాయకులు తమ రాజకీయ పలుకు బడితో 2022 ఖరీఫ్ సీజన్ లో భూమిని దున్ని వరి పంట వేసి ఏపుగా వచ్చిన వరి పంటపై మీము లేని సమయంలో గడ్డి మందు స్ప్రే చేశారని పంట ధ్వసం చేశారని, దీనివలన అన్ని పెట్టు బడులు పెట్టి సుమారుగా 25 వేలు ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు . దీనిపై స్తానిక పోలీసు అధికారులకు , రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయరు . ఇప్పటికైనా అధికారులు గిరిజన రైతు పంటను ధ్వసం చేసిన వారిపై ఎస్టి ఆట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు

## రాష్ట ప్రభుత్వం కులవృత్తులకు ప్రాధాన్యం.. జడ్పీటీసీ శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలమ్మ



**భద్రాద్రి కొత్తగూడెం** మండలం లోని కృష్ణ సాగర్, నకిరిపేట పెద్ద చెరువు, బూర్గంపహడ్ కొల్లు ,చెరువులలో మత్స్యకారులు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేప పిల్లల ను చెరువులలో... జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, బుధవారం చేప పిల్లలు పంచారు.

**మార్కెట్ చైర్మన్ ముత్యాలమ్మ మాట్లాడుతూ..**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను వారి వృత్తుల ద్వారా ప్రోత్సహిస్తున్న వారిని అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు, మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టింది అన్నారు, చేపలు విక్రయించడానికి 70 శాతం సబ్సిడీతో ద్విచక్ర వాహనాలు కూడా పంపిణీ చేసేమన్నారు, తెలంగాణ రాష్ట్రం మత్యసంపద అభివృద్ధి సాధించడమే కాకుండా వినియోగంలోనూ పురోగతిలో ఉందన్నారు, దేశంలో అత్యధిక ఎక్కువగా చేప పిల్లలు చేస్తున్నది తెలంగాణ రాష్ట్రమే అని, ఇది తెలంగాణకు గర్వకారణమని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, 24 గంటల ఉచిత విద్యుత్ ఇటువంటి అనేక పథకాలు అమలవుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు స్థానిక ప్రజలు, పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## నేర నిర్ధారణ అధునాతన పరికరంతో వాహన తనిఖీలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** అధునాతన పరికరాలతోపాత నేరస్తులు ఎవరైనా తప్పు చేస్తే వెంటనే గుర్తించి నైపుణ్యం కలిగిన పరికరాన్ని వాడుతున్న బూర్గంపాడు పోలీసులు... నేటి కంప్యూటర్ యుగంలో నేరాలను గుర్తించడంలో వినూత్న పద్ధతులను మన ఫ్రెండ్లీ పోలీసు ఉపయోగిస్తూ నేరాలను వాటి వివరాలను తెలుసుకుంటూ కేసులను త్వరితగతిన చేదించే దిశగా తెలంగాణ పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని బూర్గంపాడు పోలీసులు మండలం మొత్తం ఎక్కడకక్కడ తనిఖీలు నిర్వహిస్తూ పెండింగ్ చలానాలను జమచేపిస్తూ ముందుకు సాగుతున్నారు.. ఇటీవల పంపింగ్ మిషన్ ఉపయోగించి వాహనదారుల వేలు ముద్రలు వేయించుతూ పెండింగ్ చలానాలతో పాటు పాత నేరస్తులు గుర్తించి నేరాలను అరికట్టే విధంగా ముందడుగు వేస్తున్నారు...

మండలంలో విస్తృతంగా బూర్గంపాడు పోలీసులు వాహన తనిఖీలు జరుపుతూ ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహన తనిఖీలు చేస్తూ ఉన్నారు..

అదునాతన పరికరాన్ని ఉపయోగిస్తూ వాహనదారుల వివరాలు సేకరిస్తూ అప్పటికప్పుడు ఎండింగ్ చలానాలు మీ సేవ ద్వారా కట్టించే విధంగా పోలీసులు డ్యూటీ చేస్తూ ఉన్నారు.. ఈ అధునాతన యంత్రం వలన పాత నేరస్తులు దొరికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పెండింగ్ చలానాలు వివరాలు అప్పటికప్పుడు తెలియజేస్తూ పరికరం పోలీసులకు చాలా బాగా ఉపయోగపడుతుంది.. ఏది ఏమైనా పోలీస్ యంత్రాంగం అధునాతన పద్ధతులు ఉపయోగిస్తూ అసంఘీక కార్యక్రమాలుకు చెక్ పెడుతున్నారు..

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి - న్యూడెమోక్రసీ




పీడిత ప్రజల భూమికోసం భుక్తి కోసం సమ సమాజ స్థాపనకై అసువులు బాసిన అమరుల త్యాగాలు మరువలేనివని వారి ఆశయ సాధనకై కృషి చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మణుగూరు ఏరియా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు అన్నారు, నవంబర్ 1 నుండి నవంబర్ 9 వరకు అమరవీరుల వర్ధంతులు జరపాలని పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అశ్వాపురం లోని కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు స్తూపం వద్ద బుధవారం నాడు జెండా ఆవిష్కరణ చేసి నివాళు లు అర్పించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరులు పోలీసు ఎన్ కౌంటర్ లలో, మరికొందరు అనారోగ్యాలతో చనిపోయారని వారి త్యాగాలను మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా జోహార్ అమరవీరులకు, సాధిస్తాం సాధిస్తాం అమరవీరుల ఆశయాలు సాధిస్తాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ అమరులకు నివాళులర్పించారు కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు, కామ్రేడ్ బిజ్జం వెంకన్న, కామ్రేడ్ సూర్యనారాయణలను పోలీసులు తీవ్రచిత్రహింసలు పెట్టి మామిళ్ళ వాయి గుట్టలలో కాల్చి చంపారని, తొలి అమరుడు బత్తుల వెంకటేశ్వరరావు నాటి అనుచరులు కంచర్ల జనార్ధన్ , ఏనిక ఎల్లయ్య, సోడే దారయ్య లు నాటి బూటకపు ఎన్ కౌంటర్ సంఘటనను గుర్తు చేసుకున్నారు, అరుణోదయ కళాకారులు కొండలరావు అమరవీరులను స్మరిస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి పేదగోని ఆదిలక్ష్మి, అరుణోదయ గాయకుడు జక్కం కొండలరావు, నాయకులు సాధనపల్లి రవి, కంచర్ల జనార్దన్, చుక్కయ్య, పెద్దపల్లి శ్రీను, సోమయ్య,యం సంతోష్, నాగార్జున, చుక్కమ్మ, యల్లయ్య, దారయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com